ప్రజాశక్తి
ఆదివారం 20 నవంబర్ 2022
8 పేజీలు

ఎన్టీఆర్ కృష్ణా

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని

తండాల్లో కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని

ప్రజాశక్తి- ఎ.కొండూరు : కిడ్నీ వ్యాధుల సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. తిరువూరు నియోజకవర్గ ప్రాంతంలో కిడ్నీ వ్యాధుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. మంత్రి విడుదల రజని శనివారం ఎ.కొండూరు మండలంలో కిడ్నీవ్యాధి ప్రభావిత ప్రాంతాలైన మాన్సింగ్ తండా, దీప్లానగర్ తండాల్లో పర్యటించారు. కిడ్నీ బాధితుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఇకనుండి నెఫ్రాలజిస్ట్ సలహా మేరకు 15 రకాల మందులను కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఏ కొండూరు పిహెచ్‌సిలో అందిస్తారని తెలిపారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు రావడానికి కారణం తాగునీరని అంటున్నారని, అందువల్ల ఈ ప్రాంతంలోని గిరిజన తండాలతోపాటు అన్ని గ్రామాలకు ముందుగా ట్యాంకర్ల ద్వారా కృష్ణా జలాలను సరఫరా చేస్తామని, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.38 కోట్లతో జలజీవన్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటికి కృష్ణా జలాలను అందిస్తామని తెలిపారు. ఇప్పటికే తిరువూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని, త్వరలో ఏ కొండూరులోని తండాల్లో కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలను ఏ కొండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా చేయించుకోవచ్చని (మిగతా 6లో)

మునేటిలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మునేటిలో స్నానానికి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు మరణించారు. ఈ సంఘటన మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం...ఖమ్మం జిల్లా మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల నుండి 80 మంది విద్యార్థులు, పలు ఉపాధ్యాయులు వనభోజనాల నిమిత్తం పెనుగంచిప్రోలు వచ్చారు. మునేటి అవతల గల స్నేహ గార్డెన్స్‌లో వనభోజన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులంతా ఎంతో ఉత్సాహంతో ఆటపాటలతో మామిడి తోటల్లో సరదాగా గడిపారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమాలు అనంతరం కొంత మంది విద్యార్థులు మామిడి తోట వెనకాల గల మునేటిలోకి ఫోటోలు దిగేందుకు వెళ్లారు. ఆ తర్వాత నలుగురు (మిగతా 6లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

వార్త 6లో

సాంస్కృతిక రంగానికి పునరుజ్జీవం రావాలి

జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి

బందరు పోర్టుకు రూ.3,941 కోట్లు మంజూరు

డిసెంబర్ 21న పనులు ప్రారంభించే అవకాశం : బందరు ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బందరు పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.3941 కోట్లు మంజూరయ్యాయని మచిలీపట్నం ఎంపి బాలశౌరి తెలిపారు. శనివారం మచిలీపట్నంలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజైన డిసెంబర్ 21న పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. రెండున్నరేళ్లలో పోర్టు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పోర్టు నిర్మాణంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధిని ఇది రుజువు చేస్తోందన్నారు. పోర్టు నిర్మాణం పూర్తయ్యాక 75 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు లభిస్తాయన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల యువతీ యువకులు వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. జాతీయ రహదారి 65 మచిలీపట్నం నుండి విజయవాడ వరకు ఆరు వరుసలకు విస్తరించడానికి కేంద్రం అంగీకరించిందని తెలిపారు. గూడూరులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కటౌట్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయడాన్ని ఖండించారు.

మహాసభలో మాట్లాడుతున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రోజా

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రోజా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు రోజా డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం వీటిపీఎస్ మల్టీపర్పస్ ఆడిటోరియంలో శనివారం యూనియన్ ఎన్టీఆర్ జిల్లా తొమ్మిదో మహాసభ జరిగింది. ఈ మహాసభలో రోజా మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని, 0 – 6 సంవత్సరాలలోపు పిల్లలకు భోజనం పెట్టి ఆటపాటలు అక్షరాలు నేర్పటం, పిల్లలను బడికి అలవాటు చేయడంలో కౌమర బాలికలకు అవగాహన కల్పించడం, పేద గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీలు విశేష సేవలందిస్తున్నాయని అన్నారు. కానీ అంగన్వాడీల ప్రాధాన్యతను విస్మరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఐసిడిఎస్‌కు బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తోందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు (మిగతా 6లో)

ఆశాజనకంగా వరి దిగుబడులు

మూడేళ్ళలో ఈ సీజన్లో అత్యధికం
సగటున ఎకరానికి 34 నుంచి 38 బస్తాలు
ధాన్యం సేకరణకు వలంటీర్ల విముఖత

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కంకిపాడు మండలం దావులూరు గ్రామానికి చెందిన పి.కోటేశ్వరరావు 2.40 ఎకరాల్లో, వి.శ్రీరాములు 1.98 ఎకరాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎంటియు 1061 వరి వంగడాన్ని సాగు చేశారు. కోటేశ్వరరావుకకు 75 కిలోలు బస్తాలు 91. 2 బస్తాలు దిగుబడి వచ్చింది. సగటున ఎకరానికి 38 చొప్పున, మరో రైతు వి.శ్రీరాములుకు 1.98 ఎకరాలకుగానూ 67. 71 బస్తాలు దిగుబడి వచ్చింది. ఎకరానికి 34.20 బస్తాలు దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు ఈరకం వంగడాన్ని హార్వెస్టింగ్ చేసిన రైతులు దిగుబడులు సగటున 35 బస్తాల దిగుబడి వస్తోందని చెబుతున్నారు. గత మూడేళ్ళలో ఎకరానికి సగటున 27 నుంచి 30 బస్తాలలోపు మాత్రమే దిగుబడులు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో దీనికి భిన్నంగా 34 బస్తాల నుంచి 38 బస్తాల వరకు నమోదవుతున్నాయి.

వాతావరణం సానుకూలతే

జిల్లాలో 3,91,135 ఎకరాల్లో వరి సాగయింది. 80 శాతం విస్తీర్ణంలో ఎంటియు 1061 విత్తనాలను సాగు చేశారు. కంకిపాడు, పెనమలూరు, పెదపారుపూడి, గూడూరు తదితర మండలాల్లో వరి పంట హార్వెస్టింగ్ వేగవంతం అయింది. ఈ సీజన్‌లో వాతావరణం అనుకూలంగా ఉండటమే దిగుబడులు పెంపుకు కారణమని రైతులు చెబుతున్నారు. గత మూడేళ్ల బంగాళాఖాతంలో తుఫానులు, వాయుగుండాలు కారణంగా వర్షాలు అధికంగా కురిశాయి. దిగుబడులు ఎకరానికి 30 బస్తాలలోపుకు పడిపోవడంతో పాటు, అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. ఈ సీజన్‌లో పంట కాలంలో వాతావరణంలో ఎండ ఎక్కువ రోజులు ఉండటంతో దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు అంటున్నారు.

వాలంటీర్లు వెనుకడుగు

గత మూడు సీజన్‌లలోనూ ధాన్యం విక్రయాల్లో రైతులు

తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారు. మిల్లర్లు ఆడింది ఆట పాడింది పాటగా సాగింది. మిల్లర్లు నిర్ణయించిన ధరకే రైతులు ధాన్యం విక్రయించుకోవాల్సి వచ్చింది. ఈ సీజన్‌లో సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పూనుకుంది. ఆర్బీకెల ద్వారా రైతులు విక్రయించిన ధాన్యం ర్యాండమ్ పద్ధతిలో మిల్లులకు తరలించే విధానం తీసుకు వచ్చారు. ఆర్బీకెలను మూడు కేటగిరీలుగా విభజించారు. రెండు వేల టన్నుల కంటే ఎక్కువ ధాన్యం ఉంటే ఏ కేటగిరీలో చేర్చారు. ఇక్కడొక సాంకేతిక సహాయకుడు, ముగ్గురు వాలంటీర్లు ఉంటారు. వెయ్యి నుంచి రెండు వేల మధ్య ఉంటే బి గ్రేడ్ కేటాయించారు. వెయ్యి టన్నుల కంటే తక్కువ పంట కొనే కేంద్రాలను సీ గ్రేడ్‌లో చేర్చారు. ఇలాంటివి 161 ఉన్నాయి. ఈ రెండు చోట్ల ఒక్కొ సాంకేతిక సహాయకుడు, ఇద్దరు లంటీర్లు పర్యవేక్షిస్తారని చెప్పారు. ధాన్యం సేకరణలో సేవలందించినందుకు ఒక్కొ వలంటీర్‌కు నెలకు రూ. 1500 పారితోషికం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. చాలీచాలని పారితోషికం ధాన్యం కల్లాల చుట్టూ తిరగడానికి పెట్రోలు ఖర్చులకు చాలదని వలంటీర్లు వాపోతున్నారు. ధాన్యం సేకరణ సేవలు అందించేందుకు ఎక్కువ మంది విముఖత చూపుతున్నారు. దావులూరు గ్రామంలో ధాన్యం సేకరణకు సహాయకారులుగా ముగ్గురు వలెంటర్లు సేవలందించాల్సి ఉండగా ఒక్కరూ ముందుకు రాలేదు. వేల్పూరులో ముగ్గురు వలంటీర్లకు గానూ ఒక్కరు మాత్రమే ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో పారితోషికం పెంచి వారి రైతులకు ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా సహకరించేందుకు వలంటీర్లు సేవలు ఉపయోగించుకోవాలని పలువురు కోరుతున్నారు.

బాలికపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో నాలుగు సంవత్సరాల బాలికపై నలభై తొమ్మిది సంవత్సరాల వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడిన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన పోలీసుల కథనం ప్రకారం మునగచర్ల గ్రామంలో శుక్రవారం దళితవాడకు చెందిన నాలుగేళ్ళ బాలిక కొనుక్కువటానికి చిల్లర దుకాణంకు వెళ్లింది. చిల్లరకొట్టు యజమాని పాపట్ల ఆదాం (49) బాలికను పైకెత్తుకుని ఎవ్వరూ లేని ప్రదేశానికి తీసుకెళ్లడంతో బాలిక ఏడ్చుకుంటూ వెళ్ళి తల్లికి చెప్పింది. దీంతో వారు శుక్రవారం రాత్రి డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు బాలికను ప్రభుత్వ ఆస్పత్రి తరలించి నిందితుడు ఆదాంను రిమాండ్కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నందిగామ ఎస్‌ఐ పండుదొర తెలిపారు.

కోర్టుకు గంజాయి రవాణా నిందితులు

ప్రజాశక్తి కంచికచర్ల : ఒరిస్సా రాష్ట్రం నుండి మహారాష్ట్ర కు గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన కేసులో నిందితులను అరెస్టు చేసి శనివారం నందిగామ కోర్టులో హాజరపరిచినట్లు నందిగామ ఏసిపి కె నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద శుక్రవారం స్థానిక పోలీసులు గంజాయి రవాణా చేస్తున్న రెండు కార్లు, 4 నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 102 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. పట్టుబడిన నిందితులను స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం నందిగామ ఏసిపి కె నాగేశ్వర్ రెడ్డి మీడియా ముందు ప్రవేశపెట్టారు. నిందితులను శనివారం నందిగామ కోర్టులో రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

59 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ ఎస్ ఫోర్సుమెంటు పరిధిలో 59 మద్యం బాటిల్స్ సీజ్ చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నందిగామ స్పెషల్ ఎన్ ఫోర్సుమెంటు సిఐ ఎన్.ఇంద్రజిత్ తెలిపారు. ముప్పాళ్ళ గ్రామంలో పసుపులేటి శ్రీనివాసరావు వద్ద 47 మద్యం బాటిల్స్, హుండా యాక్టివా, అనిగండ్లపాడు గ్రామంలో చిల్లర కొట్టులో ముప్వా కోటేశ్వరరావు వద్ద 12 మద్యం బాటిల్స్ సీజ్ చేసి నట్టు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ ఎవివి శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించారు. ఈ ప్రత్యేక క్యాంపులను మండల పరిధిలోని పలు గ్రామాల్లో నెలలో ఐదురోజులు నిర్వహిస్తూ మిగిలిన రోజుల్లో రంగాపురం గ్రామ సచివాలయంలో ఈ ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి శంకరరావు తెలిపారు. కాబట్టి మండల పరిధిలోని ప్రజలు తమ ఆధార్ నమోదు, అప్ డేట్, మొబైల్ అనుసంధానం, తప్పులు సవరం చుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేద విద్యార్థులకు సాయమే లక్ష్యం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

పేద విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు రౌండ్ టేబుల్ ఇండియా ఎంతగానో కృషి చేస్తోందని అధ్యక్షులు జి.శ్రీహర్ష తెలిపారు. శనివారం లబ్బీపేటలోని రౌండ్ టేబుల్ ఇండియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంస్థ అధ్యక్షులు జి.శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అయినా తరగతి గదులు లైబ్రరీ టాయిలెట్ నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా ఎంతగానో కషి చేస్తోందని తెలిపారు. తమ సంస్థ 136 నగరాలలో పనిచేస్తోందని ఇప్పటివరకు 7,940 తరగతి గదులు నిర్మించామని వెల్లడించారు. రౌండ్ టేబుల్ ఇండియా మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రశాంతి, సంస్థ ప్రతినిధి కాట్రగడ్డ మోహన్, రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ చాప్టర్ 68 చైర్మన్ డాక్టర్. గుత్తికొండ హర్ష తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు అవసరం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి కంచికచర్ల

విద్యారంగంలో వస్తున్న సమస్యలుపై విద్యార్థిలోకం పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. కంచికచర్ల మండలం మహాసభ శనివారం స్థానిక ఎపి ఎన్జీవో కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి గోపీనాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న సోమేశ్వర రావు మాట్లాడుతూ. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహ రించే విద్యా వ్యతిరేక విధానాలను మరియు న్యూ - ఎడ్యుకేషన్ పాలసీ విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన విద్యార్థులందరికీ విద్యా పథకాలు వర్తింపచేయాలని కోరారు. నందిగామ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల దగ్గర నుంచి అధిక ఫీజులు కళాశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజులు బకాయిలు విద్యార్థులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కృష్ణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ పీజీ పరీక్ష పేపర్ వాల్యుయేషన్ పారదర్శకంగా నిర్వహిం చాలని అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ కంచికచర్ల మండలం నూతన కమిటీ 16 మందితో ఎన్నికైంది. మండల అధ్యక్షుడుగా సన్నీ కార్యదర్శిగా బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండల ఉపాధ్యక్షులుగా ప్రజ్వల్, అరవింద, యశ్వంత్, వంశీకృష్ణ, మండల సహాయ కార్యదర్శి లుగా రసూల్, వంశీ, నరసింహారావు,

మాట్లాడుతున్న సోమేశ్వరరావు

, భావన, మండల కమిటీ సభ్యులుగా రవి కిరణ్ ,ప్రశాంత్ , స్వర్ణ జ్యోతి, రమ్య, శివ కుమార్ , . కష్టపియ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహిళా కన్వీనర్ జాహిద మండల్ నాయకులు వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విలువలతోనే అత్యుత్తమ భవిత

ప్రజాశక్తి - వన్‌టౌన్

మానవీయ విలువలను పెంపొందిం చుకొని ముందుకు సాగే విద్యార్థులకు అత్యుత్తమమైన భవిష్యత్ సొంతమవుతుందని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 55వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవం ఆ కళాశాల గ్రంథాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పి. విజయబాబు మాట్లాడుతూ వివిధ కోర్సులకు తల్లిదండ్రులు లక్షలాది రూపాయాలను వెచ్చించి తమ పిల్లలను చదివిస్తున్నారన్నారు. దాంతో ఆ పిల్లలు ఆర్థికాంశాలనే ప్రధానంగా తీసుకొని ముందుకు సాగటం వలన విలువలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఎక్కడైతే విలువలను బోధిస్తారో అక్కడ తమ పిల్లలకు విద్యాబుద్ధులను నేర్పించాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండగా రాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నరహరశెట్టి శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, విద్యావేత్త పి. శారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. భాగ్యకుమార్, గ్రంథాలయ విభాగాధిపతి శ్రీనివాసరాజు, అసిస్టెంట్ లైబ్రరియన్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి -తిరువూరు : రాష్ట్ర స్థాయి జట్టు నుండి అఖిల భార త ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ మహిళా కబడ్డీ జట్టుకు తిరువూరు మండ లం, ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని ధారావతు లక్ష్మి ఎంపికయ్యారు. ఈనె ల 13న విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో కబడ్డి రాష్ట్ర జట్టుకు తుది ఎంపిక జరిగింది. డిసెంబర్ సిమ్లాలో జర గబోయే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు కు లక్ష్మి ప్రాతినిధ్యం వహించను న్నట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఈల ప్రోలు కేశవరావు శనివారం విలేకర్లతో చెప్పారు. ఈసం

దర్భంగా లక్ష్మిని పాఠశాలలలో ఉపాధ్యాయులు అభినందించారు.

చంద్రబాబు భాష హేయం : ఎంఎల్‌సి

ప్రజాశక్తి -నందిగామ

చంద్రబాబు తన పార్టీ పేరు తిట్లు, దుషణలు, పచ్చి బూతుల పార్టీగా మార్చేశారని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ విమర్శించారు. శనివారం రాత్రి నందిగామ వైసిపి కార్యాల యంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో చంద్రబాబు వాడిన బాష హేయమైనదన్నారు. గో బ్యాక్ అన్నందుకు కోపం రావటం హస్యాస్పదమన్నారు. చంద్రబాబు వల్ల అన్యాయానికి గురైన ప్రాంతానికి, అన్యాయానికి గురి అవుతున్న ప్రాంతానికి... ఆ ప్రాంత

మాట్లాడతున్న
మొండితోక అరుణ్ కుమార్

ప్రజలకు ఇంకెంత కోపం రావాలి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పట్టాభి నుంచి పవన్ కల్యాణ్ వరకు తిడుతుంటే వైసిపి నాయకులకు కోపం రాదా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు 2024 ఎన్నికలే చివరి ఎన్నికలని తెలిపారు. మొన్న నందిగామలో ఆయన మీద రాయి విసిరారు అంటూ చంద్రబాబు నాయుడు నానా యాగి చేసి టిడిపి నేతలు కూడా డ్రామా రక్తి కట్టించారన్నారు. నందిగామలో మీకు రాయి తగిలిందో .. లేక చెట్టు కొమ్మ తగిలిందో త్వరలోనే వీడియో ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామన్నారు.

ప్రభుత్వ ఆదాయానికి వైసిపి గండి

ప్రజాశక్తి-నందిగామ

ప్రభుత్వ ఆదాయానికి వైఎస్ఆర్ పార్టీ నాయకులు గండి కొడుతున్నారని టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి విమర్శించారు. శనివారం వీరాస్వామి మాట్లాడుతూ నందిగామ మండలంలోని కంచల, (పల్లగిరి) మాగల్లు, ఇసుక క్వారీలు ప్రభుత్వ అనుమతులు తో ప్రారంభించామని చెబుతున్నారని, కానీ సంబంధిత క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయో లేవో ప్రశ్నార్థకం అని విమర్శించారు. కంచెల క్వారీలో డంపింగ్ నుండి కాకుండా డైరెక్టుగా మునేరు లోపల నుండి 200 జె.సి.పి మిషన్ల నుంచి తోడి లోడింగ్ చేస్తున్నారని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ నుండి కాకుండా, డైరెక్ట్ గా ఇసుక క్వారీ (మునేటి లోపల) నుండి రాత్రులా కూడా ఇసుక రవాణా చేయుటకు అనుమతులు ఇచ్చారా అని అధికారులను ను ప్రశ్నించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడ గొల్లపూడికి చెందిన చిరుమామిళ్ళ సత్యనారాయణ ప్రసాద్, గోవర్ధన లు రూ.50116లు, నందిగామ మండలం గొల్లమూడి వాస్తవ్యులు హరి చిట్టిబాబు, అరుణలు రూ.20516 లు, కోదాడ మండలం గణపవరం వాస్తవ్యులు రూ.50580లు విరాళంగా అందజేశారు. దాతలందరికీ శ్రీ స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రములు అందించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - గంపలగూడెం : నేటి బాలలే రేపటి పౌరులని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. శనివారం ఆయన గంపలగూడెంలో నాడు నేడు నిధులపై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలలో నాడు-నేడు పనుల్లో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికై ఒక కోటి 40 లక్షల రూపాయల నిర్మించనున్న నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంఈఓ సోమశేఖర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పిటిసి కె శామ్యూల్, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ రాణి, సర్పంచ్ వేముల కస్తూరి ,పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు

పిఎసిఎస్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో సొసైటీ భవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి చేపడుతున్నట్లు స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో 44 లక్షల రూపాయలతో నిర్మించిన వేమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, గ్రామ సర్పంచ్ బేతపూడి పున్నమ్మ, సొసైటీ అధ్యక్షులు నరమనేని వెంకటేష్, జెడ్పిటిసి యేసుపోగు దేవమణి, ఎంపీపీ మార్కపుడి గాంధీ పాల్గొన్నారు.

ఎన్‌జిఓస్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి-నందిగామ : ఎన్జిఓస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామ్ బాబు ఏకగ్రీవంగా ఐదు సార్లు ఎన్నికవటంతో శనివారం నందిగామ న్యాయవాదులు ఘనంగా సన్మానం చేశారు. నందిగామ న్యాయవాదులు ఈశ్వరప్రగడ రంగారావు, మట్టా ప్రసాద్, జయరాజు, మన్నెం నారాయణ రావు,దేవరాజు, చిరుమామిళ్ళ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా...ఉల్లాసంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారంనాడు జిల్లాలోని అన్ని మండలాల్లో ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, యువతీ యువకులు వివిధ పోటీల్లో ఉత్సాహంగా..ఉల్లాసంగా పాల్గొని సందడి చేశారు. చల్లపల్లి : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దిశా చట్టం, మహిళ సాధికారికతపై మహిళా పోలీస్ లావణ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలకు మ్యూజికల్ చైర్స్, క్లాసికల్ డాన్స్, చిత్రలేఖనం, రంగవల్లి పోటీలు నిర్వహించారు. గవర్నమెంట్ కాలేజ్ అవనిగడ్డ, పుచ్చగడ్డ ఎంపీపీ స్కూల్, ఎస్ ఆర్ వై ఎస్ ఉన్నత పాఠశాల, మదర్ థెరిస్సా, సన్ ఫ్లవర్ , జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. క్లాసికల్ డాన్స్‌లో ప్రథమ స్థానం మదర్ థెరిస్సా స్కూలుకు చెందిన జలజ గెలుపొందారు. ఎంపీ యూపీ స్కూల్ పుచ్చగడ్డ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని పొందారు. మ్యూజికల్ చైర్స్ మదర్ తెరిసా ప్రథమ స్థానం ఎస్ వి ఆర్ ఎస్ ద్వితీయ స్థానం పొందారు. ఎంపీ యూపీ స్కూల్ పుచ్చగడ్డ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. లక్ష్మీపురం గ్రంథాలయ అధికారి టి.రాంబాబు, చల్లపల్లి గ్రంథాలయ అధికారి కె.గణేష్ కుమార్ పర్యవేక్షించారు. **ఉంగుటూరు :** ఉంగుటూరు గ్రంథాలయంలో బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలికలు అందమైన ముగ్గులు వేసేందుకు పోటీపడ్డారు. ఎంపీపీ స్కూల్ టీచర్ పద్మావతి పోటీలను పర్యవేక్షించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇస్తామని గ్రంథాలయ అధికారిణి తెలిపారు. **మోపిదేవి :** మోపిదేవి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ అధికారి కె.సుధీర్ కుమార్ మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం సాయంత్రం ముగింపు సమావేశంలో గ్రంథాలయం వద్ద బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి సుధీర్ కుమార్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన రావి జ్యోత్స్న దేవి మహిళల హక్కుల గురించి వివరించారు. పెదకళ్ళేపల్లి శాఖ గ్రంథాలయం వద్ద అధికారి కె.సోమలత ఆధ్వర్యంలో మహిళలకు, గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ఎస్ డి ఎం ఎస్ పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ముగింపు సమావేశంలో బహుమతులు అందజేస్తారని ఆమె తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు ఆశా దేవి, పీహెచ్ సి వైద్యులు డాక్టర్ హారిక, గ్రామస్తులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి నివాళులర్పించారు. వీరకుమారి 20 మంది విద్యార్థులను గ్రంథాలయంలో చేర్పించారు. కాలేజీ విద్యార్థులకు 'దిశ' చట్టంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. గ్రంథాలయాధికారులు బిహెచ్‌వి కృష్ణారావు, బి.రమణి మాట్లాడారు. పెదపారుపూడి : ఇందిరాగాంధీ జయంతి-మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత, దిశ చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకురాలు యంవియస్ లక్ష్మీ, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండల కేంద్రమైన పమిడిముక్కల, ఐనపూరు, మేడూరు, కపిళేశ్వరపురం గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలు జరిగాయి. మహిళలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఐనపూరులో బొబ్బా లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మేడూరు, కపిలేశ్వరపురం గ్రంథాలయాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మోపిదేవిలో

పమిడిముక్కలలో

ఉయ్యూరులో

పెదపారుపూడిలో

ఓటర్ల జాబితాలో సవరణలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఓటర్ల జాబితా సవరణను షెడ్యూలు ప్రకారం సక్రమంగా నిర్వహించటానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ప్రతి శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపైన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ (ఈఆర్ ఓలు) ఆదివారం, డిసెంబర్ 3,4 తేదీల్లో ప్రతి పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రత్యేక క్యాంపులు చేపట్టాలని, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్ వైజర్లు నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి సాయంత్రం 6 గంటలకు రిపోర్టును సమర్పించాలన్నారు. ఆయా తేదీలలో ప్రతి నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్లు కలిగిన పాఠశాలలు, కళాశాలలను తెరిచివుంచే విధంగా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్పులు చేర్పులు, అభ్యంతరాలను స్వీకరించడానికి వారి పోలింగ్ స్టేషన్లలో సరిపడా సంఖ్యలో 6, 6బి, 7, 8 ఫారమ్లతో పాటు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్ట్రోరల్ రోల్స్ కలిగి ఉ.10 గం.ల నుంచి సా.5 గం.ల వరకు బూత్లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండే విధంగా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు చూడాలన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత : సింహాద్రి

ప్రజాశక్తి-నాగాయలంక

రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. నాగాయలంక మండలం కమ్మనమోలు గ్రామ సచివాలయం పరిధిలోని నాలి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 440 గహాలను శనివారం ఆయన సందర్శించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత పాలకులు నిషేధించిన భూములను ఆ జాబితా నుండి సిఎం జగన్

తొలగించినందుకు సింహాద్రి రమేష్‌బాబుకు నాలి గ్రామానికి చెందిన రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలు ఓడించినా బుద్ధి రాలేదా? : కైలై

ప్రజాశక్తి-పమిడిముక్కల

గత ఎన్నికల్లో ప్రజలు ఓడించినా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఇంకా బుద్ధి రాలేదని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో శనివారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నందమూరి వీరమ్మ, ఎంపీటీసీ మేరుగ శ్రీలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, యేనుగ మస్తానరావు, వైసిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, అగినపర్రు పిఎసిఎస్ అధ్యక్షులు అక్కినేని సతీష్, పమిడిముక్కల మండల వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్ పాల్గొన్నారు. మర్రి దుర్గారావు, ఎంపిడిఒ సుధా ప్రవీణ్, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, మంటాడ గ్రామ కార్యదర్శి సునీత, కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, నామా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. చోరగుడిలో జరిగిన అన్నసమారాధన జరిగింది.

వికలాంగులకు అన్నదానం

నాగాయలంక : స్థానిక శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ సేవా కమిటీ ఆధ్వర్యంలో పేద సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు ఇద్దరు దాతలు ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాదాన్ని ఏర్పాటుచేశారు. నాగాయలంకకు చెందిన తలసిల రామకృష్ణ చౌదరి, అరుణ కుమారి, కుమారుడు రాజీవ్(యుఎస్ఎ), పాప ఇందిర,అల్లుడు దీపక్, మనవరాలు అనుస్మాన్, నాగాయలంక వాస్తవ్యులు ఉద్యోగ రీత్యా అమెరికాలో నివాసం ఉంటున్న దాత అన్నదానానికి విరాళాన్ని అందజేశారు.

నేడు పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-చల్లపల్లి

ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ ఆదివారం చల్లపల్లిలో జరగనుంది. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాపు పోలినాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు పర్యవేక్షణలో కార్మికులు గుంటూరు నాగరాజు ప్రాంగణంలో వేము కిరణ్ వేదికను ఏర్పాటుచేశారు. మహాసభకు వచ్చే నాయకులు, కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. సిఐటియు మండల అధ్యక్షుడు మహమ్మద్ కరీముల్లా, యూనియన్ నాయకులు కనగాల ప్రసాద్ సహకరించారు.

సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు

రూ.6 లక్షలు మంజూరు : ఎంపిడిఒ

గన్నవరం (ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలోని జగనన్న హౌసింగ్ ఎనిమిది లేఔట్లకు ఇంటర్నల్ రోడ్లు అభివృద్ధి చేయటానికి, కల్వర్టర్లు, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి ఆరు లక్షలు మంజూరయ్యాయని ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. లబ్ధిదారులంతా ఈ నెలాఖరులోపు బేస్‌మెంట్ లెవెల్ పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ ఫణి ధూర్జటి, జి.ఎస్.వి శేషగిరిరావు ఎంపిడిఒ వనజాక్షి, తహశీల్దారు ఎం.సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న మహిళలు

తెలుగు మహిళల అరెస్ట్‌పై నిరసన

ప్రజాశక్తి-పెదపాడుపూడి

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)ల గౌరవానికి భంగం కల్గించేలా సోషల్ మీడియాలో ప్రచారం చేశారంటూ గుడివాడకు చెందిన టిడిపి మహిళా నేతలు అసిలెటి నిర్మల, సిరిపురపు తులసిరాణి, మాదాల సునీత, బంటు రోజాలపై 505 క్లాజ్ 2 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్‌చేశారు. నేతల అరెస్టును టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఖండించారు. టిడిపి మహిళా నేతల అరెస్టును ఖండిస్తూ పెద్ద సంఖ్యలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి శ్రేణులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు ఆర్డీవో ఎన్.విజయ్ కుమార్ అన్నారు. గ్రామదర్శినిలో భాగంగా శనివారం బోల్లపాడు గ్రామంలో పర్యటించి అంగన్వాడీ కేంద్ర, వెల్నెస్ సెంటర్, పేదల ఇళ్ల కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఎంపీటీసీ గంగారత్నం, ఎంపీడీవో విమాదేవి, తహసీల్దార్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ ముత్యాలరావుకు వైవిబి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా ఎంపికైన వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుకు జిల్లా సర్పంచ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో విశాఖజిల్లా గంభీరం గ్రామ సర్పంచ్ లక్ష్మీ ముత్యాలరావు ఎంపిక కాగా ఆమెకు చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్, జిల్లా సర్పంచ్‌ల తరపున గోలి వసంతకుమార్, మూడే శివశంకర్, సూరపనేని శేషవరప్రసాద్, ఎస్.కె.జాన్ భాష, కందిమల్ల పూర్ణకుమారి, ముప్పనేని రవి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

ప్రజాశక్తి-బంటుమిల్లి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ శళాశాలలో శనివారం అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్మోహనరావు సారధ్యంతో సెమినార హాలులో జరిగింది. 'సమాజంలో పురుషుల పాత్ర గురించి ప్రిన్సిపాల్ వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ బి.దేవజయరాజు కుటుంబ నిర్వహణ, తండ్రి బహుముఖ పాత్రను వివరించారు. కోఆర్డినేటర్ జి.బి.ఆనంద కుమార్ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. చరిత్ర శాఖాధిపతి సుజాత ప్రాయోజిత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి, ఐకూాయ కో ఆర్డినేటర్ ఆర్.హిమాలినీదేవి సారధ్యంలో అధ్యాపకులు సుజాత, జోత్స్న రత్న తదితరులు పురుష అధ్యాపకుల్ని ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు రామారావు, ప్రసాద్, పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధికి ప్రభుత్వాస్పత్రిలో నాణ్యమైన వైద్యం : కలెక్టర్

కిడ్నీ వ్యాధి బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఏ కొండూరు : కిడ్నీ వ్యాధులు ఉన్నవారు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని, విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా కిడ్నీ వ్యాధికి నాణ్యమైన వైద్యం చేస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సూచించారు. శనివారం ఏ కొండూరు మండలంలోని కిడ్నీ వ్యాధి బాధిత తండా మాన్సింగ్ తండాలో ఆయన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులతో మాట్లాడారు. కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పర్యటనలో భాగంగా ఆయన ముందుగా మాన్సింగ్ తండా వచ్చారు. అక్కడ ఆయన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గిరిజనులను వారి ఆరోగ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటున్నామని కలెక్టర్ కు చెప్పగా అందుకు ఆయన స్పందించి ప్రైవేట్ ఆస్పత్రిలో చేసే వైద్యానికి దీటుగా విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెఫ్రాలజిస్టులు వైద్యం చేస్తున్నారని, ప్రైవేటు ఆసుపత్రులలో ఇచ్చే మందులే ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఉచితంగా ఇస్తారని ఆయన బాధితులకు సూచించారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం వల్ల ఆర్థికంగా కంగిపోవటం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పీహెచ్సీ డాక్టర్ దివిజ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప మహోత్సవం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం ఊర్మిళా నగర్ మెయిన్ రోడ్డులో స్థానిక వైసిపి నాయకులు మాదాల తిరుపతిరావు ఆధ్వర్యంలో అయ్యప్ప భక్త బందం ఆధ్వర్యంలో అయ్యప్ప భజన కార్యక్రమం శుక్రవారం రాత్రి కనుల విందుగా ఘనంగా జరిగింది. ఈ అయ్యప్ప పడి మహోత్సవాన్ని గొల్లపూడి దేవస్థానం ప్రధాన గురువు మురళీధరన్ నంబూద్రి చేతులమీదుగా కేరళ సాంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాలకు మాజీ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెలంపల్లిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, భవానీ భక్తులు, గోవింద భక్తులు, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కొత్త ఓటర్లను నమోదు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : 18 సంవత్సరాల వయస్సున్న వారిని ఓటర్లగా నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్థానిక సూర్యారావుపేటలోని కర్నాటి రామమోహన్‌రావు మునిసిపల్ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్ 151 నుంచి 161 వరకు ఉన్న 11 పోలీస్టేషన్లను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం 6,7,8 బిఎల్‌ఓల అవగాహనను పరిశీలించారు. 6బి ఫారంలను తప్పని సరిగా ఓటర్ సంతకంతోతీసుకోవాలన్నారు.

కెవిపిఎస్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : ఎన్టీఆర్ జిల్లా కెవిపిఎస్ 6వ మహాసభలు ఈనెల 23, 24 తేదీలలో పెనుగంచిపోలులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి జి నటరాజు తెలిపారు. 23 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పెనుగంచిప్రోలు గ్రామంలోని పాత సినిమా హాల్ సెంటర్ నుండి ప్రదర్శన బయలుదేరి అంబేద్కర్ కాలనీ, ఉత్తర బజారు నుండి పెనుగంచిప్రోలు తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయం ముఖ ద్వారం తదితర ప్రాంతాల మీదగా సాగి పడమట వీధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే,డా.బీఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద గల సెంటర్లలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు దళిత సమస్యల గురించి ఉపన్యసిస్తారని, ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.

'ఆవాస్ దివాస్'పై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆవాస్ దివాస్ పథకం కింద లబ్ధిదారుల అవగాహన సదస్సు, గ్రౌండింగ్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో ఆవాస్ దివాస్ కింద 783 పక్కా గహాలు మంజూరయ్యాయని వాటిలో 410 మంది లబ్ధిదారులు గహాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారనీ అన్నారు. అలాగే 80 మందికి బిల్లులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి పి శంకర్రావు, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామినేని వీరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణలంక, రాణిగారి తోట, రామలింగేశ్వర నగర్ ప్రాంతాలలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. స్థానిక ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకొని పలు ఆదేశాలు ఇచ్చారు. 15వ డివిజన్‌లోన రామలింగేశ్వర నగర్ ప్రాంతములో గల రిటైనింగ్ వాల్ ప్రక్కన 20 యం.ఎల్.డి సేవెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద రోడ్ అభివద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సర్కిల్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. అదే విధంగా డ్రెయిన్ నిర్మించడానికి రోడ్డు మార్జిన్ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. అక్కడ ఉన్నటువంటి ఇళ్ళులనింటినీ సర్వే చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్), ఇతర అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగ సంక్షోభం - మద్దతు ధరల చట్టం - ప్రభుత్వ విధానాలు

రాష్ట్ర సదస్సు చిత్రమాలిక

ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎగ్జిబిషన్‌లో పుస్తకాలను చూస్తున్న విజూకృష్ణన్

ఎఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ధావలే, హన్నన్‌మొల్లా అభివాదం

సదస్సులో ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన అభినందిస్తున్న లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

సదస్సులో మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నా శివశంకర్, కంచుమాటి అజయ్‌కుమార్

ప్రజానాట్య మండలి కళాకారుల గీతాలాపన

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఆగని గన్నవరం 'పంచాయితీ'

ముప్పానేని రవి వర్సెస్ సౌజన్య

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీలో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదులు చేస్తున్న మాజీ సైనిక ఉద్యోగి ముప్పానేని రవికి, సర్పంచ్ నిడమర్తి సౌజన్యల మధ్య వివాదం తారా స్థాయికి చేరింది. శనివారం ముప్పానేని

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇస్తున్న సర్పంచ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రవి

రవి ఇంటికి 20 మందితో సర్పంచ్ సౌజన్య వెళ్లి గొడవ పడడం, ఆ సమయంలో ఆయన గట్టిగా మాట్లాడటంతో ఇరుగ్రూపుల వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. సిఐ సత్యనారాయణ పరిశీలన చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇరుగ్రూపుల వారు చెబుతున్న వాదనలు ఇలా ఉన్నాయి. మాజీ సైనిక ఉద్యోగి ముప్పానేని రవి మాట్లాడుతూ పంచాయతీలో అవినీతి, నిధుల దుర్వినియోగం, అవకతవకలపై జిల్లా కలెక్టర్, వార్డు మెంబర్లతో కలిసి ఫిర్యాదు చేశానన్నారు. అధికారులు విచారణ చేపట్టి రూ.1.58 కోట్లు అవినీతి జరిగినట్లుగా గుర్తించారన్నారు. ఆ సొమ్ములో రూ.90 లక్షలు సర్పంచ్, మరో రూ.90 లక్షలు కార్యదర్శి దుర్వినియోగం చేసినట్లుగా పేర్కొన్నారన్నారు. అవినీతిపై పది రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని సర్పంచ్ నిడమర్తి సౌజన్య, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్‌కు నోటీసులు ఇచ్చారు. వారు ఇచ్చిన సమయం శనివారంతో ముగిసింది. ఈ క్రమంలో తనపై దాడి చేయడం ద్వారా భయపెట్టి కలెక్టర్ వద్ద నుండి ఫిర్యాదు విత్ డ్రా చేసుకునేలా చేయాలని సర్పంచ్ కుట్రపన్నారు. శ్రీనగర్ కాలనీ ఏరియాలో ఉన్న అపార్ట్మెంట్‌లోని తన ప్లాటుకు సర్పంచి సౌజన్య, రాచేటి రుతమ్మ, మహమ్మద్ రఫీ, పివిఎస్ ఆర్ కృష్ణ, మరో 10 మందితో కలిసి వచ్చారు. గన్నవరం పంచాయతీ లో జరిగిన రూ.1.58 కోట్లు దుర్వినియోగం పై పెట్టిన ఫిర్యాదు వెంటనే వెనక్కి తీసుకోవాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. తనపై ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోకపోతే ఎట్రాసిటీ కేసు పెడతామంటూ బెదిరించారు. తాను గట్టిగా సమాధానం ఇవ్వడంతో కోపంతో రెచ్చిపోయిన వారంతా తన ఇంట్లోని సామాగ్రి ధ్వంసం చేశారు. నోటికొచ్చినట్టు బూతులు తిట్టారు. తాను గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశాను. ఆయనకు మద్దతుగా ఎంపిటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు, తిరువీధి రవి, వై ఎస్ ఆర్ సి పి నాయకులు సూరం విజయ్ కుమార్ పాల్గొన్నారు. ముప్పానేని రవిపై సర్పంచి అనుయాయులు దాడిని తీవ్రంగా ఖండించారు. అవినీతిని ప్రశ్నిస్తే కులం రంగు పులుముతారా? అంటూ సూరం విజయకుమార్ మండి పడ్డారు.

సర్పంచ్ నిడమర్తి సౌజన్య ఏమన్నారంటే : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న తాను ఎస్సీ మహిళ కావడంతో వేధింపులకు గురిచేస్తున్నారు. ఆ వేధింపులు భరించలేక పోలీస్‌స్టేషన్‌లో తన భర్త నాగేశ్వరరావుతో కలిసి వెళ్లి ఫిర్యాదుచేశాను. గ్రామానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగి ముప్పానేని రవికుమార్ తన గురించి సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ తనను మానసికంగా వేధింపులు గురి చేశాడు. ఈ విషయంపై అడగాటానికి రవి ఇంటికి తన అనుయాయులతో కలిసి వెళ్లాను. ఈ విషయం మాట్లాడటానికి ప్రయత్నించగా రవి అసభ్య పదజాలంతో దూషించారు. అదేమని అడగ్గా కులం పేరుతో దూషించాడు. ముప్పానేని రవి వ్యవహరించిన తీరుపై గన్నవరం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాను. సర్పంచికి మద్దతుగా బుద్ధవరం ఉప సర్పంచ్ బసవరావు, కృష్ణ, రూతమ్మ, రఫీ, సదా లక్ష్మీ పాల్గొన్నారు. తాను దళిత మహిళను కావటం వల్ల ఇలా ఆరోపణలు చేస్తూ తనకు వేధింపులకు గురిచేస్తున్నారని సర్పంచ్ సౌజన్య ఆవేదన వ్యక్తంచేశారు. దళితురాలు సర్పంచ్‌గా ఉంటాన్ని జీర్ణించుకోలేని కొందరు అగ్రకులానికి చెందిన వారు భరించలేకపోతున్నారని బసవరావు చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, బీసీలకు ఇచ్చిన అవకాశం వల్లే ఆమె సర్పంచ్ అయ్యారని పేర్కొన్నారు.

నిత్యాన్నదానానికి సరుకులు వితరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల

ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయటం మహాదానమని పెనుమత్స గ్రామానికి చెందిన రామచంద్రరావు (రాము) అన్నారు. పమిడిముక్కల మండలంలోని పెనుమత్స గ్రామం

లారీలో సరుకులు పంపుతున్న దాతలు

నుంచి దండమూడి పూర్ణయ్య చౌదరి 81వ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదానానికి ప్రత్యేక లారీ ద్వారా సరుకులను పంపించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దండమూడి పూర్ణయ్య చౌదరి మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచారని గుర్తుచేశారు. ఖద్దరు దుస్తులు ధరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. ధ్యాన గురువుగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, లక్ష్మణరావు, దండమూడి పూర్ణ పూర్ణయ్య చౌదరి, కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ నందమూరి అచ్చెమాంబ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి-మోపిదేవి

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థుల

శనివారం కార్తీకమాన సమారాధన పాఠశాల ప్రిన్సిపాల్ కె.వీర రవి ఆధ్వర్యంలో పురిగడ్డ వార్పు వద్ద ఇరిగేషన్ బంగ్లా సమీపంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు హాజరై మాట్లాడారు. మాజీ ఎఎంసి చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, అవనిగడ్డ ఎంపీపీ తుంగల సుమతిదేవి, అవనిగడ్డ మండల వైసిపి అధ్యక్షులు రేపల్లి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కె.వీర రవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గ్రామదర్శిని

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని జమీదింటకుర్రు, అప్పికట్ల,గురివిందగుంట గ్రామపంచాయతీల్లో శనివారం గ్రామదర్శిని నిర్వహించారు. జమీదింటకుర్రు గ్రామదర్శినికి నోడల్ ఆఫీసర్ బి. గౌతమ్ (అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్), అప్పికట్ల గ్రామదర్శినికి నోడల్ ఆఫీసర్ పి.పద్మావతి, గురివిందగుంటకు నోడల్ అధికారి ఐ.జ్యోతిర్మయి హాజరయ్యారు. పాఠశాలలు,

పెదపారుపూడి మండలంలో పాల్గొన్న అధికారులు

అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్, గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేశారు. **పమిడిముక్కల :** గ్రామాలు అభివృద్ధి చెందడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పెషలాఫీసర్ ఆనందరావు అన్నారు. పమిడిముక్కల మండలంలోని కమలాపురం, పెనుమత్స, శ్రీరంగాపురం, ముళ్లపూడి గ్రామాల్లో శనివారం గ్రామదర్శిని జరిగింది. గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శి పావని, శ్రీరంగపురం గ్రామ కార్యదర్శి దుర్గాభవాని పాల్గొన్నారు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ప్రతిఒక్కరూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కావూరి చైతన్య కోరారు. గ్రామదర్శినిలో భాగంగా శనివారం మండలంలోని కట్టవాని చెరువు, చిన్న గొన్నూరు, కుచికాలపూడి, ఉలవలపూడి గ్రామాల్లోని ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ

ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కేంద్రాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో నూతన గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కుచికాయలపూడి గ్రామంలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో టాయిలెట్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఫణి ధూర్జటి, హ్యాండలూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.రఘునంద, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ సుల్తానా, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, జల జీవన మండల ఐ ఈ సి ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు .

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఆరుగురికి ఆపరేషన్ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామమూర్తి, ట్రెజరర్ ఫణిగోపాల్, పరంధామయ్య, సుబ్రహ్మణ్యం, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పెన మృతులకు ఘన నివాళి

అమరవీరులకు నివాళులర్పిస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివిసీమలో 1977లో సంభవించిన పెనుతుపానులో అశువులు బాసిన మృతులకు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నాయకులు ఘన నివాళులర్పించారు. శనివారం వైసిపి ఆధ్వర్యంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పులిగడ్డ వద్ద ఉన్న ఉప్పెన మృతుల పైలాన్ వద్ద పూలమాలలువేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. మాజీ ఎఎంసి చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ, అవనిగడ్డ సర్పంచులు దాసరి విజయ్ కుమార్, గోరుమాచ్చు ఉమా, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, లంకమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ చింతలపూడి బాలు, అవనిగడ్డ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పద్మిరాజు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ద ప్రసాద్ ఆధ్వర్యంలో ఉప్పెన మృతులకు ఘన నివాళి అర్పించారు. మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకట కృష్ణారావు, ఇటీవల మతి చెందిన సినీ నటుడు కృష్ణ, జి ఎం కొండయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి రామ్మోహనరావు, లకనం నాగాంజనేయులు, బావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, నాయకులు బాదర్ల లోలాక్షినాయుడు, ఉల్లి శేషగిరి, రేయాల మురళి, రేపల్లె రోహిత్, కోసూరి అవినాష్, తుంగల నరేష్, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, టి.నరేష్, ఎ.రంగనాథ్, గరికిపాటి శ్రీను, మండలి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మండలి బుద్ధప్రసాద్ తదితరులు

చంద్రబాబుకు ఓటమి భయం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఎన్నికలకు ముందే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఓటమి భయం పట్టుకుందనీ, అందుకే పిచ్చిప్రేలాపనలు చేస్తున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. అవనిగడ్డలోని వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారనీ, తాటతీస్తా తోలువలుస్తా అంటున్నారన్నారు. ఇలాగే మాట్లాడితే ప్రజలు వచ్చే ఎన్నికల్లో కూడా ఇంట్లో కూర్చోబెడతారని జోస్యం చెప్పారు. తానేదో మాయలు, మంత్రాలు వచ్చిన మాయగాడిలా చంద్రబాబు వింతగా మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు అంత శక్తి ఉంటే గత ఎన్నికల్లో ఎందుకు చిత్తుగా ఓడిపోయారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీని కలిసిన రోజు నుంచి చంద్రబాబు మానసిక స్థితి మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సమితి దేవి, వైసిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పద్మి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామదర్శిని రెండో విడత ప్రారంభం

చలివేంద్రపాలెం, దావులూరు గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

75 గ్రామాలను సందర్శించిన అధికారులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రెండో విడత గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా శనివారం కంకిపాడు మండలంలోని చలివేంద్రపాలెం, దావులూరు గ్రామాల్లో పర్యటించారు. తొలుత చలివేంద్రపాలెంలోని జగనన్న లే అవుట్‌ను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. గృహ నిర్మాణాలను పరిశీలించారు. 40 మంది లబ్ధిదారులు 85 శాతం గృహ నిర్మాణాలు పూర్తి చేసినట్లు గుర్తించారు. కాలనీలో తాగునీరు సౌకర్యం కోసం బోరు వేయించి పైప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. జగనన్న విద్యాకానుక పథకం కింద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫామ్, షూలు, బెల్ట్, స్కూల్ బ్యాగ్‌లు విద్యార్థులకు అందిందీ లేనిదీ ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకంలో మెను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు.

జిఒ 52ను ఉపసంహరించుకోవాలి : గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 52ను తక్షణం ఉపసంహరించుకోవాలని, లేకపోతే డిసెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టాలని గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్ లో శనివారం గిరిజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం గిరిజన ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు మళ్లీ భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కుంభ రాంబాబు, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల రామచంద్రయ్య మాట్లాడుతూ బోయ, బెంతో ఒరియా కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 52 విడుదల చేసి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్‌తో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 32 లక్షల మంది గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎన్‌టిఎఫ్ అధ్యక్షులు మానిపాటి నవీన్ చంద్ర నాయక్, కళావతి కోఆర్డినేటర్ బొజ్జగాని రామస్వామి, బి వెంకటరమణ నాయక్, రామ్మూర్తి నాయక్, తీగల చంద్రశేఖర్ చక్రి నాయక్, విష్ణు నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు కేసి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక రంగానికి పునరుజ్జీవం రావాలి

జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : సాంస్కృతిక రంగానికి పునరుజ్జీవం రావాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. సమాచార వ్యవస్థ ఆధునీకరణతో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారని, ఆ వూబి నుంచి బయట పడాలని సూచించారు. 'మల్లెతీగ' సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యాన రెండు రోజులపాటు జరిగే 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు' శనివారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళా రంగానికి పెద్ద పీట వేస్తూ ఆ రంగానికి చెందిన వారికి అత్యున్నతమైన పదవులను ఇచ్చారని ప్రశంసించారు. రాష్ట్ర సమాచార చట్టం ప్రధాన కమిషనర్ ఆర్. మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తాన్నారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను హాజరైన తొలి సభ ఇదేనని, అదే జర్నలిస్ట్ మిత్రులు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాన సమాచార కమిషనర్‌గా తన పరిధిలో ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. ఎపిఎస్ఆర్‌టిసి సొసైటీ అధ్యక్షులు వెంకట్ ఎస్ మేడపాటి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర సారస్వత పరిషత్తు, గజల్ ఫౌండేషన్ సహకారంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేడతామని ప్రకటించారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ ప్రజా వాగ్గేయకారులు , ఎమ్మెల్సీ వెంకన్న, రాష్ట్ర అధికార బాషా సంఘం అధ్యక్షులు పి.వి విజయ్ బాబు, విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్.ఆర్ గాంధీ నాగరాజన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతి రావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరి రావు, విజయవాడ ఫర్టీ 9 ఫర్టిలిటీ సెంటర్ చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సుమ వర్మ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ గజల్ శ్రీనివాస్‌తోపాటు డాక్టర్ రెంటాల శ్రీ వేంకటేశ్వర రావు, గజల్ కవులు సూరారం శంకర్, డి. రామ శర్మ, ఆత్మీయ అతిథులు శ్యామల, విజయ గోలి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఘంటా విజయ్ కుమార్, కమిటీ సభ్యులు, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు, ఆహ్వాన కమిటీ సభ్యులు కలిమిశ్రీ, ఇస్కా రాజేష్ బాబు, చొప్పా రాఘవేంద్ర శేఖర్, యేమినేని వెంకటరమణ, వల్లూరు ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రమణ యశస్వి గజల్ సంపుటి తేనెవిందు ఆవిష్కరణ జరిగింది. ప్రాంగణంలో ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా చక్కెర, రక్తపోటు పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ ఉత్సవాల్లో 'సాహిత్యంలో వస్తున్న మార్పులు'పై చర్చలు, కొత్తతరం రచయితల కోసం లబ్ధప్రతిష్ఠులైన రచయితలతో సాహిత్య శిక్షణా తరగతులు, కథ, కవిత, గజల్ ప్రక్రియలపై చర్చా కార్యక్రమాలు, మధుర గీతాలాపనలు, ఆయారంగాల్లో సేవ చేసిన కళాకారులకు, రచయితలకు సన్మానాలు, కవి సమ్మేళనాలు, కొత్త పుస్తకావిష్కరణలు, కళారూపాల ప్రదర్శనలు జరిగాయి.

చనిపోతా.. సమాధి నుంచి మూడు రోజుల్లో లేస్తా...

గొల్లనపల్లిలో ఓ పాస్టర్ విచిత్ర పోకడలు

ప్రజాశక్తి - గన్నవరం : ముందుగానే సమాధి తవ్వుకున్నా..పది రోజుల్లో తాను చనిపోతా.. సమాధిలో నుంచి మూడు రోజుల్లో లేచి బయటకు వస్తా.. మూఢత్వంలో ఉన్న వారి కళ్లు తెరిపిస్తా..అంటూ గొల్లనపల్లి లో ఓ పాస్టర్ చేస్తున్న హడావిడి అటు కుటుంబ సభ్యులను ఇటు గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తోంది. ఆ గ్రామంలో పాస్టర్ గా పనిచేస్తున్న పులపాక నాగభూషణం (50)కు భార్య, ఇద్దరు ఆడపిల్లలున్నారు. తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు ఆ గ్రామంలోనే ఉంటున్నారు. పాస్టర్ గా పని చేస్తున్న నాగభూషణం కొద్ది రోజుల నుంచి విచిత్రమైన పనులు చేస్తున్నాడు. గ్రామంలోని తన స్థలంలో గొయ్యి తవ్వుకొని సమాధికి సిద్ధం చేశాడు. పది రోజుల్లో తాను చనిపోతానని, ఖననం చేసిన తర్వాత మూడు రోజుల్లో సమాధి నుంచి బయటకు వస్తానని కనిపించిన వారందరికీ చెబుతున్నాడు. విచిత్రమైన ధోరణిలో మాట్లాడుతున్న పాస్టర్ తీరు చూసి గ్రామ పెద్దలు విస్మయానికి లోనవుతున్నారు. కుటుంబ సభ్యులు అయోమయంలో పడిపోయారు. ఎంత చెప్పినా నాగభూషణం ప్రవర్తనలో మార్పు రావడం లేదు. మూఢత్వంలో ఉన్న వారి కళ్లు తెరిపించడానికి తాను సమాధి నుంచి మూడు రోజుల్లో బయటకు వస్తానని అంటున్నాడు. ఇది జరగని పని అని అందరికీ తెలుసు. అయితే ఎవరు అతనివారించడం లేదు. దీంతో భక్తి వెర్రి తలలు వేసినట్లుగా బతికి ఉండగానే సమాధి తవ్వకొని, దాని పక్కనే ఫోటోతో బ్యానర్ కూడా ఏర్పాటు చేసుకున్నాడు. చనిపోయిన మనిషి తిరిగి బ్రతికి రాడన్న వాస్తవాన్ని అంగీకరించే పరిస్థితిలో నాగభూషణం లేరు.ఇతని మానసిక పరిస్థితిని సరి చేసేందుకు ఎవరైనా ముందుకు రావాలని కుటుంబ సభ్యులకు కోరుతున్నారు.

2 నుండి ఎంబివికెలో స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డిసెంబరు 2 నుండి నగరంలోని ఎంబివికెలో స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్ ప్రారంభించనున్నట్లు ఎంబివికె విద్యారంగ బాధ్యులు ఎస్.పి.రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీషులో 30 ఏళ్ల శిక్షణ ఇస్తున్న బొడ్డపాటి చంద్రశేఖర్ శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు 40 రోజులపాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 30వ తేదీలోపు ఎంబివికెలో దరఖాస్తు పూర్తిచేసి ఇవ్వాలని, పాస్‌పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డ్ జిరాక్సు జతచేయాలని కోరారు. ఇతర వివరాల కోసం 7382193413, 9490098042 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

27న సచివాలయ ఉద్యోగుల ప్రథమ మహాసభ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర ప్రథమ మహాసభను ఈ నెల 27న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, వైవి రావు శనివారం తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

జగనన్న లేవుట్లలో మౌలిక వసతులు : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : జగనన్న లేవుట్లు లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు విజయవాడ సబ్ కలెక్టర్ అతిథి సింగ్ వెల్లడించారు. నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, రహదార్ల అభివృద్ధి ఇప్పటికే జరుగుతున్నాయన్నారు. విజయవాడ రూరల్ లోని నున్నలో గల ఆరుగ్రామాలకు చెందిన గృహనిర్మాణాలను హౌసింగ్ డే సందర్భంగా ఆమె శనివారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఇఇ రవికాంత్, డిఇఇ నాగమల్లేశ్వరరావు, ఎంపిడిఓ భారతి, తహశీల్దార్ శ్రీనివాస నాయక్ , వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

తండాల్లో కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం

పేర్కొన్నారు. డయాలసిస్ చేయించుకోవడానికి విజయవాడ వెళ్లే కిడ్నీవ్యాధి బాధితుల కోసం బస్సులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. తిరువూరు శాసనసభ్యుడు కొక్కిలిగడ్డ రక్షణ నిధి మాట్లాడుతూ వినగడప వద్ద కట్టలేరుపై హై లెవెల్ బ్రిడ్జిని త్వరలో నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు అడిగిన ప్రశ్నలకు స్థానిక వైద్య సిబ్బంది సరియైన సమాధానం చెప్పకపోవడంతో ఆయన వారిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మండలంలో ఏం జరుగుతుందో సమాచారం లేదని వైద్య సిబ్బందిని మందలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, జిల్లా వైద్యాధికారి సుహాసిని, తిరువూరు ఆర్డీవో ప్రసన్న లక్ష్మి, స్థానిక పిహెచ్ సి డాక్టర్ దివిజ, ఏ కొండూరు ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పిటిసి సభ్యుడు భూక్య గనియా, కష్టారావు పాలెం సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి, దీప్లానగర్ ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సిపిఎం, గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ నేతల వినతులు

ఏ కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి బాధితుల సమస్యలపై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు పానెం ఆనందరావు, గిరిజన సంఘం నాయకులు డి రాముడు తదితరులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినికి వినతి పత్రం అందజేశారు. శనివారం మండలంలోని మాన్సింగ్ దీప్లానగర్ తండాలో పర్యటించిన మంత్రిని కలిసి ఏ కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధుల వలన ఇప్పటికే వందలాదిమంది చనిపోయారని వివరించారు. కిడ్నీ వ్యాధి బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతోపాటు అన్ని గ్రామాలకు తాగునీరు కోసం శుద్ధిచేసిన కృష్ణా జలాలను సరఫరా చేయాలని, మండలంలోని ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించాలని, ఇప్పటికే కిడ్నీ వ్యాధితో మతి చెందిన కుటుంబాల వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తు తరాలకు ఈ వ్యాధి సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు సంక్షేమ హాస్టల్స్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రతినెల వైద్య పరీక్షలు నిర్వహించి మెడికల్ కిట్స్ అందచేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజినీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న డివి.కృష్ణ

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

కుట్ర జరుగుతోందన్నారు. పేదలకు బాసటగా నిలుస్తున్న ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తోందన్నారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. పర్మినెంట్ ఊసే ఎత్తడం లేదన్నారు. 30 సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందించినా ప్రభుత్వాలు ఎలాంటి సౌకర్యాలు అమలు చేయడంలేదని విమర్శించారు.కానీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఎలాంటి సంక్షేమ పథకాలు వర్తింప చేయడంలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేల చెల్లించాలని, అంగన్వాడీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది. మహాసభలో సిఐటియు ఎన్టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాసరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.సుప్రజ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల, సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్, సిఐటియు మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మునేటిలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

విద్యార్థులు స్నానం చేసేందుకు నీటిలోకి దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయారు. కేకలు వేయగా పలువురు విద్యార్థులు ఇద్దరిని కాపాడగలరు. మరో ఇద్దరు విద్యార్థులు పూర్తిగా నీటిలోకి చిక్కుకొని మునిగిపోయారు. జాలర్ల సహాయంతో వలలు వేసి ఇద్దరు విద్యార్థులను బయట తీశారు. అప్పటికే ఆ ఇద్దరు విద్యార్థులు మతి చెందారు. ఆరో తరగతి విద్యార్థి శీలం నాగిరెడ్డి(12), నాలుగో తరగతి విద్యార్థి నీలం జస్వంత్(10) మరణించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సమాచారం అందించగా వారు అక్కడ చేరుకొని మతి చెందిన కుమారులను చూసుకొని బోరున ఏడుస్తూ స్పృహ తప్పారు. స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ నిర్వహించి కేసు నమోదు చేశారు. ఇద్దరు విద్యార్థులు మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ జడ్జి నందు ఖమ్మం

M.V.O.P.No.512/2021

పిటీషన్:
1)యలమంచిలి రేణుక
2)యలమంచిలి శివ తేజ ...క్లయిమ్ పిటీషనర్స్
మరియు
1)ఎల్.మహేశ్వర్ రెడ్డి
2)ఎస్.శ్రీకాంత్
3)డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ కం లిమిటెడ్ రిప్ర.బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, విజయవాడ
...రెస్పాండెంట్స్

టు,
ఆర్2 : శాఖమూరి శ్రీకాంత్, తండ్రి. ప్రభాకర్ రావు, వృత్తి: ఓనర్ ఆఫ్ లారీ టిప్పర్ బేరింగ్ నెం. AP 16 TX-8339 నివాసం: ఇం.నెం 11-40, కానూరు గ్రామం, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా, AP-520007

నోటీసు

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్ నెం-2 అయిన మీపై మోటార్ యాక్సిడెంట్ క్లయిమ్ రాబట్టుకొనుటకు పైన తెలిపిన కోర్టు నందు దావా వేసినారు. ఇట్టి దావా ది.30-11-2022న వాయిదా ఉన్నది. కావున ఆరోజున మీరు స్వయంగా గానీ మీ తరపు న్యాయవాది ద్వారా గానీ జవాబు చెప్పుకొనుటకు పైన తెలిపిన కోర్టునందు ఉ॥గం॥10-30 ని॥లకు హాజరుకాగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//
జి.చంద్రలీల మోహన్,
న్యాయవాది, ఖమ్మం,
సెల్:9966228333

క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం : జోగి

ప్రజాశక్తి-గుడూరు

విద్యార్థి దశలో చదువుతోపాటు క్రీడలూ ఎంతో అవసరమని, గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల్లో భాగస్వాములు కావాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శనివారం ఆయన బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి గూడూరు మండలం మల్లవోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి టెన్నీకాయిట్ అండర్ 14, అండర్ 17 బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి జోగి రమేష్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికీ చదువుతో పాటు క్రీడలూ ఎంతో అవసరమన్నారు. తద్వారా చిన్ననాటి నుంచే శరీర వ్యాయామం ద్వారా వికాసంతో పాటు ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వివిధ పథకాల ద్వారా చదువుకు ఎంతో ప్రాముఖ్యతనిస్తున్నారన్నారు. రు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ఇతర ప్రజాప్రతినిధులతో కలసి టెన్నీకాయిట్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల జడ్పీటీసీ వేమూరి సురేష్ రంగబాబు, గూడూరు ఎంపీపీ సంగం మధుసూధనరావు, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, మండల వైసీపీ అధ్యక్షులు తలుపుల వెంకట కృష్ణారావు, రాష్ట్ర ఎస్ఎఫ్ఐ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, వైసీపీ మండల కన్వీనర్ ఎం.రాజబాబు, పెడన 3వ వార్డు కౌన్సిలర్ బి.గంగయ్య, విద్యా కమిటీ చైర్మన్ నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు పాండురంగారావు, గ్రామ సర్పంచ్ బి.సాంబశివయ్య, ఆర్బీకే చైర్మన్ మహాలక్ష్మయ్యనాయుడు, ఎంపీటీసీ పిట్ల రామిరెడ్డి, గొరిపర్తి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి జోగి రమేష్, బాలశౌరి

విద్యతోపాటు కళలపై ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

యువత విద్యతోపాటు సాంస్కృతిక రంగాల వైపు కూడా దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక స్పష్టం చేశారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. దేశంలో యువత ఉన్నత చదువులతోపాటు సాంస్కృతిక రంగాలపై కూడా మక్కువ చూపాలన్నారు. అప్పుడే యువతలో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆహూతులను అలరించాయి. జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి యు.శ్రీనివాసరావు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పాల హారిక

రామిరెడ్డి, బ్రహ్మాచారిలకు సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఎం.రామిరెడ్డి, కంట్రోలర్ బ్రహ్మాచారిలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బిసి నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నోబుల్ కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసి ఒరిజినల్ మార్క్ లిస్టులు అందక ఉన్నత విద్యకు దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. సంబంధిత అంశాన్ని యూనివర్శిటీ రిజిస్ట్రార్ రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. సమస్యపై ఆయన సత్వరమే స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారికి ఒరిజినల్ మార్కుల లిస్టులు త్వరగతిన అందేలా చేయడం పట్ల శేకుబోయిన వారికి కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ ఎం.రామిరెడ్డి, కంట్రోలర్ బ్రహ్మాచారిలను పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో బీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట బాబు, చేబోయిన కోటేశ్వరరావు, పుట్టి రాజశేఖర్, ఎం.పవన్, బిసి యువసేన నాయకులు పాల్గొన్నారు.

రామిరెడ్డిని సత్కరిస్తున్న బిసి సంఘం నాయకులు

నేడు మెగా వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-పెడన

సహాయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పెడన బట్ట జ్ఞాన కోటయ్య హై స్కూల్లో అను గ్రూప్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

నేరాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్లో గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్థల సోమేశ్వరరావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి మాట్లాడుతూ పాస్కో, బాలల హక్కులు, వివిధ చట్టాల గురించి వివరించారు. బాలికల పై నేటి సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం కోర్టుల న్యాయమూర్తులు శిరీష, రామచంద్ర రావు,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాసరి భాగ్యలక్ష్మి,బార్ అసోసియేషన్ సెక్రటరీ ప్రకాష్, న్యాయవాదులు స్వామి, విమల్ కుమార్, బ్రదర్ జిమ్మి, పిల్ వి రవికుమార్ ఉపాధ్యాయులు,మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయలక్ష్మి

కంప్యూటర్ పరిజ్ఞానంతోనే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-గన్నవరం

విద్యార్థులు ఇంగ్లీష్తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం పూర్తిస్థాయిలో పెంపొందించుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ముంబై ట్రిబుల్ ఐటీ పూర్వ విద్యార్థి, చెన్నై హెచ్సిఎల్ కంపెనీ టెక్నికల్ లీడ్ పొన్నాడ ప్రేమ్ శేఖర్ అన్నారు. శనివారం గన్నవరం మండలం కేసరపల్లి వి.కే.ఆర్ కళాశాలలో కంప్యూటర్ రంగంలో వస్తున్న మార్పులు-విద్యార్థులకు అవగాహనపై సదస్సు జరిగింది. కంప్యూటర్ అధ్యాపకులు శ్యామల అధ్యక్షత వహించారు. ప్రేమ్ శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం మనిషి జీవనశైలిలో కంప్యూటర్ టెక్నాలజీ అంతర్భాగమైందన్నారు. దానిని ఆకళింపు చేసుకోవాలంటే ఇంగ్లీషు పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. తెలుగు వచ్చిన వారు కేవలం ఆంధ్రప్రదేశ్కే పరిమితం అవుతారని, హిందీ వచ్చినవారు దేశమంతా తిరగొచ్చున్నారు. అదే ఇంగ్లీషు వస్తే ప్రపంచమంతా చుట్టి రావొచ్చునని వివరించారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని ఆయన వివరించారు. కంప్యూటర్ రంగంలో వస్తున్న మార్పులు, విద్యార్థులు చేయాల్సిన పనులు అర్థమయ్యేలా విశదీకరించారు. ఆ తర్వాత విద్యార్థులు అడిగిన పలు సమస్యలకు కంప్యూటర్ ప్రాజెక్ట్ ద్వారా సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు నవీన్ కుమార్, హేమ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

అధికారులంతా సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేసి గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మచిలీపట్నం మండలం ప్రత్యేకాధికారి, ద్వామా పిడి, హౌసింగ్ పిడి జీ వీ సూర్యనారాయణ సూచించారు. హౌసింగ్ డే లో భాగంగా శనివారం ఆయన మండల పరిధిలోని మంగినపూడి, తాళ్లపాలెం పంచాయతీలను సందర్శించి గృహ నిర్మాణాలు జరుగుతున్న లే ఔట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్ల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత బుక్కీపర్లపై ఉందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వెలుగు ఏ పి ఎం, సి సి లని ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న సూర్యనారాయణ

దుండగులను శిక్షించాలి : ఉప్పాల

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ప్రజల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ కటౌట్ని దగ్ధం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక

అన్నారు. శనివారం జిల్లాపరిషత్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. గూడూరులో శుక్రవారం సీఎం జగన్ కటౌట్ని గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతనెల నేతన్న నేస్తం కార్యక్రమానికి పెడన వచ్చిన సందర్భంగా 40 అడుగుల కటౌట్ని గూడూరులో ఏర్పాటు చేశామన్నారు. ఈవిషయంపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడామన్నారు. మరోసారి ఎక్కడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

హంసలదీవిలో గ్రామదర్శిని

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని పోటుమీద హంసలదీవి గ్రామ పంచాయతీలలో శనివారం గ్రామదర్శిని కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారులు శివరాం ప్రసాద్, మురళీ కిషోర్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సచివాలయాలు, సిపిడబ్ల్యూఎస్ స్కీము, అంగన్వాడీ సెంటర్లు, మండల పరిషత్

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రాథమిక పాఠశాలలు, ఎస్డబ్ల్యూపిసి షెడ్లను నూతన గృహ నిర్మాణాలను, ప్రత్యేక అధికారులు పరిశీలించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులను మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్ స్తంభాల సమస్యలు ఉన్నాయని తెలిపారు. అనంతరం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా గ్రామాల్లో స్వచ్ఛతా రన్ చేపట్టారు. పోటుమీద సర్పంచ్ ఉప్పాల లక్ష్మీ కనకదుర్గ, హంసలదీవి సర్పంచ్ కొక్కిలిగడ్డ బిక్షాలు, మండల విద్యాశాఖ అధికారి రామదాసు, ఇన్ఛార్జి ఎంపిడిఒ నాగరేవతి, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ భాను ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రహ్మణ్యం, ఎపిఎం పి.శ్రీనివాస్, ఉప్పాల వెంకటేశ్వరరావు , సచివాలయ, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎస్ఐ కన్నుమూత

ప్రజాశక్తి-పెడన

గత కొంతకాలంగా పెడన స్టేషన్లో ఎస్సై-2 విధులు నిర్వహిస్తున్న జె.వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం గుడివాడలోని ఈవిఆర్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించారు. ఆయన1983 బ్యాచ్కి చెందిన వారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల పెడన ఎస్సై రవిచంద్ర కుమార్, పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు. పెడన ఎస్సై, పెడన పోలీస్ సిబ్బంది భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలకు డిమాండ్

- గొల్లపూడి బైపాస్ రోడ్డులో సిఐటియు నిరసన

ప్రజాశక్తి - భవానీపురం

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 18వ తేదీన గొల్లపూడి గాంధీజీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లోని గరుడ ట్రాన్స్‌ఫోర్టులో పని ముగించుకుని అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న ఇద్దరు కార్మికులు మృతిచెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గొల్లపూడి బైపాస్ రోడ్డులోని కమర్షియల్ కాంప్లెక్స్ గేటు ముందు శనివారం సిఐటియు పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ గొల్లపూడి కాంప్లెక్స్‌లో పనిచేసుకుని ఇళ్ళకు వెళ్లే క్రమంలో ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో కార్మికులు చాలామంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేయకపోవటం వల్ల టిప్పర్లు అతి వేగంగా ప్రయాణిస్తుండటంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. ఈ ప్రమాదాల నివారించాలంటే సిగ్నల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, వెనువెంటనే స్పీడ్ బ్రేకర్లు వేయాలని పోలీసు, విఎంసి అధికారులకు బోయి సత్యబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పశ్చిమ నగర సహాయ కార్యదర్శి జి. వెంకట్రావు (చౌదరి), సి.హెచ్. దాసు, రాజా, మస్తాన్, రమణ, గురవా రెడ్డి, దేవుడు, శ్రీను, రామారావు, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో నాయకులు బోయి సత్యబాబు తదితరులు

మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి

- విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : వెలగలేరు ప్రాంతంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల లే అవుట్‌లో మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలని అధికారులను విజయవాడ నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. వెలగలేరులో జరుగుతున్న ఇళ్ల లే అవుట్లను శనివారం పరిశీలించిన విజయవాడ నగర కమిషనర్, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెలగలేరు ప్రాంతంలో జరుగుతున్న జగనన్న ఇళ్ళ లే అవుట్ లో మౌలిక వసతుల పనులు వేగవంతము చేసి లబ్దిదారుల గృహ నిర్మాణాలు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 24 గం.లు విద్యుత్ ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మంచినీటికి సంబందించి పోలవరం వాగు నుండి నీటిని తీసుకోచే విధంగా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించా మన్నారు. పట్టణ ప్రాంతంలోని నిరుపేదల సొంతింటి కలను నేరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న గృహ నిర్మాణ పథకంను ప్రవేశపెట్టి, అర్హులైన పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసిందన్నారు. లే అవుట్లో లబ్దిదారులు గహా నిర్మాణం చేపట్టేందుకు వీలుగా కనీస సౌకర్యాలైన విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు.

ఖాదీ బజార్ - 2022 ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

పటమట పంటకాలువ రోడ్డులోని సెల్లా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఖాదీ బజార్ - 2022ను శాసన సభ్యులు గద్దె రామమోహన్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి ఏటా ఖాదీ బజార్‌ను ప్రారంభిస్తుందన్నారు. ఈప్రదర్శన చేతి వృత్తి వృత్తుల వారికి సహకారం అందించేందుకు ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ వారి ఉత్పత్తులన కొనుగోలు చేసి ప్రోత్సాహం అందించాలన్నారు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గ్రీప్ మాట్లాడుతూ ఈప్రదర్శన ఖాదీ గ్రామీణ పరిశ్రమ కమిషన్, వారి ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రదర్శనలో ఖాదీ వస్త్రాలతో పాటు గ్రామీణ ఉత్పత్తులు, హస్తకళలు, కొయ్యబొమ్మలు, కళంకారి వస్త్రాలు, అగరుబత్తీలు, స్వచ్ఛమైన తేనే, ఆయుర్వేద ఉత్పత్తులు, ఖాదీ రెడీమేడ్ వస్త్రాలు, ఖాదీ, పాలీ వస్త్రాలు, ఉంటాయన్నారు. ప్రదర్శన ఈనెల 28వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు దేవినేని అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-విజయవాడ : ఆదివారం సెలవు అయి నప్పటికీ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యధావిధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఎం శివప్రసాదరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఆదివారం కూడా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదావిధిగా పని చేస్తాయని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు వాసవి క్లబ్ జిల్లా వార్షిక సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బెంజిసర్కిల్ వద్ద గల శేషసాయి కళ్యాణమండపంలో ఈనెల 20వ తేదీ ఆదివారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి212ఎ 4వ వార్షిక సమావేశం జరుగుతుందని క్లబ్ జిల్లా గవర్నరు పవన్‌కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఓ హెూటల్‌లో శనివారం సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈసమావేశంలో క్లబ్ ప్రతినిధులు చెన్నగిరి శ్రీనివాసరావు, తూనుగుంట్ల శ్రీధర్, దుడ్డు నాగేశ్వరరావె, ఆడ్డగళ్ల శ్రీనివాసరావు, బొడ్డు శ్రీనివాసరావు, నందిపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని నాలుగవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి రాజారామ్ అన్నారు. స్థానిక పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో హెచ్ ఐవి/ ఎయిడ్స్ బాధిత కుటుంభ సభ్యులకు "న్యాయ విజ్ఞాన సదస్సు" జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి రాజారామ్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమాన మేనన్నారు. ప్రతి ఒక్కరికీ చట్టం న్యాయం కల్పిస్తుం దన్నారు. నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్, ఉమ్మడి కష్ణ జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, మండల న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్ సి హెచ్ రాధాకుమారి మాట్లాడారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు, జోనల్ కోఆర్డినేటర్స్, యఫ్ మమత పాల్గొన్నారు.

దాళ్వాకు సాగునీటిపై మొండి వైఖరి

దాళ్వాకు సాగునీరు విడుదల చేయడంపై ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు వెళుతోంది. ఒకపక్క రైతులు సాగునీరివ్వాలని డిమాండ్ చేస్తుండగా, ప్రభుత్వం మాత్రం ససేమిరా అంటోంది. దాళ్వాలో వరి సాగుకు అనుమతించాలని ముఖ్యంగా కృష్ణాజిల్లా బంటుమిల్లి, కృత్తువెన్ను మండలాల రైతులు ఏకంగా ఆందోళనలకు సైతం దిగారు. వివిధ రూపాల్లో నిరసనలకు శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యాన జిల్లా మంత్రి జోగి రమేష్‌కు, బంటుమిల్లి తహశీల్దారుకు వినతిపత్రాలు కూడా సమర్పించారు. అంతేగాక బంటుమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఈనెల 10 నుండి వారం రోజులపాటు దీక్షలకు దిగారు. లక్ష్మీపురం సెంటరులో రాస్తారోకోకూ ఉపక్రమించారు. రైతుల ఆందోళనలకు విస్తృత స్థాయిలో పార్టీకతీతంగా మద్దతు లభించింది. కనీసం బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో దాళ్వా పంటలో వరి సాగుకు అనుమతలివ్వాలని రైతులు కోరుతున్నారు.

బంటుమిల్లి లక్ష్మీపురం సెంటరులో రాస్తారోకో చేస్తున్న రైతులు (ఫైల్)

బంటుమిల్లి ప్రాంతం సముద్ర తీరం కావడంతో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. సార్వా తర్వాత దాళ్వా సాగుకు సముద్రతీర ప్రాంతం అనువుగా ఉండదు. ఎందుకంటే ఈ ప్రాంతంలో అధిక శాతం భూమిలో అపరాలు పండటానికి అవకాశం లేదు. దీంతో రైతులు అపరాలు వేయటానికి సాహసించడంలేదు. గత ఏడాది ప్రభుత్వం దాళ్వాలో వరిసాగుకు ప్రభుత్వం అనుమతివ్వలేదు. దీంతో తప్పనిసరి పరిస్థితిలో రైతులు అపరాలు సాగుచేశారు. కానీ అధిక శాతం మంది రైతులకు ఖర్చులు కూడా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ఈసారి కూడా దాళ్వాకు సాగునీర్వికపోతే పొలాల్లో ఉప్పు పండిపోయి సార్వా పంటల సాగులో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. డెల్టా ప్రాంతంలో ఉండడం, సముద్ర తీరం కావడంతో వరి సాగు తప్ప వేరే పంటలు పండే అవకాశం లేదు. ఉప్పు పండిపోయి సార్వా సాగులో సారవంతం లేక పంటలు పండటం లేదని రైతులు చెబుతున్నారు. అందువల్ల దాళ్వా లేకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆందోళన చెందుతున్నారు. సార్వాలో పంటల దిగుబడి పెద్దగా లేకపోయినా కౌలు రైతులకు దాళ్వాలో ఎంతోకొంత దిగుబడి వస్తుంది. ఈసారి దాళ్వా లేకపోతే వారి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా ఉంటుంది. వలసలు వెళ్లే పరిస్థితులు ఎదురవుతాయంటున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని, దాళ్వాలో వరి సాగుకు అనుమతివ్వాల్సింది పోయి మొండిగా వ్యవహరిస్తోంది. రిజర్వాయర్లలో పూర్తిస్థాయిలో నీరు ఉన్నా ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినా ప్రభుత్వం దాళ్వాకు సాగునీరిచ్చేందుకు ససేమిరా అంటోంది. ఇటీవల జరిగిన కృష్ణాజిల్లా 37వ నీటి పారుదల సలహా మండలి సమావేశంలో 2022 సంవత్సరపు ఖరీఫ్ (సార్వా) నీటి వినియోగం, 2022-23లో రబీ (దాళ్వా) సాగు కార్యాచరణ ప్రణాళికపై జరిగిన సమీక్షలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీటి లభ్యత సరిపోయినంత లేనందున దాళ్వాకు సాగునీరివ్వడం సాధ్యపడదని, అందువల్ల రైతులు ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని మంత్రి జోగి రమేష్ స్పష్టం చేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు జిల్లాలో 10.35 లక్షల ఎకరాల్లో వరి, 0.23 లక్షల ఎకరాల్లో చెరకు, 1.81 లక్షల ఎకరాల్లో ఆక్వాకు సాగునీటితోపాటు తాగునీటికి మొత్తం 118.70 టిఎంసిల నీరు ఉపయోగించినట్లు ప్రకటించారు. ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టులో 41.15 టిఎంసిల నీరు మాత్రమే ఉందని, దీనిలో 36.20 టిఎంసిలు ప్రస్తుత ఖరీఫ్‌కు ఇంకా ఇవ్వాల్సి ఉందని చెప్పుకొచ్చారు. మిగిలిన నీటి లభ్యత వచ్చే దాళ్వాకు ఏవిధంగానూ సరిపోదని ప్రకటించారు. దాళ్వాకు కనీసం 51 టిఎంసిల నీరు అవసరం ఉంటుందని, అందువల్ల రైతులు ఆరుతడి పంటలకు సిద్ధం కావాలని ప్రకటించారు. కానీ రైతులు నీటి లభ్యతపై తప్పుడు లెక్కలు చెబుతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకూ కురిసిన భారీ వర్షాలతో ఎన్నడూలేనంతగా రిజర్వాయర్లు పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో ఉన్నాయని ప్రభుత్వమే ప్రకటించిందని, కానీ తీరా ఇప్పుడు నీటి లభ్యత సరిగాలేదని చెబుతోందని విమర్శలు చేస్తున్నారు. ఒకవైపు రైతు ప్రభుత్వమని చెబుతూనే, మరోవైపు తమను మోసం చేస్తోందని రైతులు విమర్శిస్తున్నారు. ఏదిఏమైనా రైతుల సమస్యను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి దాళ్వా సాగుకు నీరిచ్చేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వీక్షణం

- ఎం.బి.నాథన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.